ఆంధ్రసచిత్రవారపత్రిక

ప్రతి శుక్రవారం — కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, రాజా సినీవార్తలతో వెలువడుతున్నది — తప్పక చదవండి

THE ANDHRA PATRIKA
Regd. No. 1118

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం 61
సంచిక 118
పుటలు: 4
వెల: 18 పైసలు
విమానంద్వారా 25 పైసలు

అత్యున్నతమైన వజ్రాలకు, అధునాతనమైన బంగారు నగలకు మీ షాపుకు ఒక్కసారి దయచేయండి
ఎల్.కె.ఎస్. జ్యూయలర్స్
ఫోన్: 32775
203, ఎన్.ఎస్.సి. బోస్ రోడ్, మద్రాసు-1.

ఎరువులను చిన్న, పెద్ద రైతులకు వేర్వేరు ధరలకు యివ్వ వీలుపడదు: షిండే స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూలై 29: ఎరువులు చిన్న రైతులకు ఒక ధరకు, పెద్ద రైతులకు మరొక ధరకు యివ్వాలంటే సాధ్యపడని పరిపాలన రీత్యా సాధ్యం కాదని నేడు లోక్‌సభలో వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ ఏ. పి. షిండే శ్రీ కె. ఎం. సుధాకర్ ప్రశ్నకు జవాబిస్తూ పేర్కొన్నారు.

ఇటీవల ఎరువుల ధరలు పెరగడం వల్ల వ్యవసాయోత్పత్తి పై ఎడగల ప్రభావం గురించి యిప్పుడే ఖచ్చితంగా చెప్పలేమనని డాక్టర్ లక్ష్మీనారాయణ పాండే ప్రశ్నకు శ్రీ షిండే జవాబిచ్చారు.

వ్యవసాయోత్పత్తి అనేక విషయాలపై ఆధారపడి వుంటుందని, అందులో ఒకటి ఎరువులని ఉయన అన్నారు.

వ్యవసాయానికి ఉపయోగించే వస్తువులు మొదలైన వాటి ధరలకు, వ్యవసాయోత్పత్తుల ధరలకు పూర్తి సామ్యం వుంటుందని తాను చెప్పజాలనన్నారు.

మొత్తం ఆర్థిక పరిస్థితి దృష్ట్యా రైతుల ప్రయోజనాలు కాపాడడం, ఉత్పత్తి దారుని, పనియోగదారుని ప్రయోజనాలకు పొంతన కూడడం ప్రభుత్వం అభిమతమన్నారు.

ఎరువుల కొరత 25 శాతం వుంటుందని ఆయన అంచనా వేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వాల కోర్కెలన్నీ పెంచితే అంటే లోటు 40 శాతం వుండనున్నదన్నారు.

నిరుటి కంటె, అనగా 25—28 లక్షల టన్నుల కంటె తక్కువగా ఎరువులు ఈ యేడు లభ్యమవుతాయనే భావం రాలేదన్నారు. ఈ యేడు 32—33 లక్షల టన్నులు లభ్యం కాగలవన్నారు. దిగుమతి ఖర్చులు పెరిగినందున ఎరువుల ధరలు పెంచక తప్పింది కాదన్నారు.

చిన్నరైతులను ప్రోత్సహించాలని ఒక వైపు చెబుతూనే మరొక వైపు వారికి ఎరువులు కొనే స్తోమత చూపకపోవడం చిత్రం కాదా అని శ్రీ భగవత్ జా ఆజాద్ ప్రశ్నించగా వారికి తగు బుణ సదుపాయం కలిగించాలని రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశించి జర్మనీయని శ్రీ షిండే జవాబిచ్చారు.

రవాణా ఛార్జీలు

భారత్ ఆహారసంస్థ కడుతున్న రవాణా వగైరా ఛార్జీలు ప్రయివేటు ఎగుమతులు చేస్తే వాటి కంటే తక్కువని ఒక సందర్భంలో శ్రీ షిండే వెల్లడించారు.

ఈ సంస్థ సాదా ఖర్చులు అర్థం పర్థం లేనంతగా ఎక్కువని పార్లమెంటు సభ్యుడు కమిటీ ఒకటి పేర్కొనడం గురించి శ్రీ జగన్నాథరావు ప్రస్తావించగా శ్రీ షిండే పై విషయం తెలిపారు.

అఖిలభారత ఆహారధాన్యాల వర్తకుల సంఘం గోధుమకు క్వింటాల్‌కు సాదా ఖర్చులకు 30.80 రూపాయలు చెప్పగా ఆహారసంస్థ 1973—74 లో 23.09 రూపాయలకే సరిపుచ్చుకొన్నట్లు శ్రీ షిండే వెల్లడించారు.

కోయంబత్తూరు, జూలై 29: అంధియూరు అనేచోట పోలీసులు గత శుక్రవారంనాడు నలుగురు చుకు లను అరెస్టు చేసి వారివద్దనుంచి వందరూపాయల దొంగనోట్లు 30, 20 రూపాయల దొంగనోట్లు 8 స్వాధీనం చేసుకున్నారు.



"ఏవిటి సార్! వళ్లు అలా కాలిపోతుంది జ్వరంతో మీరు యిలా...!"
"అబ్బే మరేంలేదు అలా మార్కెట్టుకి వెళ్లొచ్చా ఆ ధరల వేడికి అంతే!"

యోగ పరిశోధనా కేంద్రానికి నారాయణాద్రిపై స్థలనిర్ణయం

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, జూలై 29: యోగపరిశోధనా కేంద్రం స్థాపనకు నారాయణాద్రిపై స్థలం నిర్ణయం జరిగింది.

తమిళనాడు గవర్నరు శ్రీ కె. కె. షా, పార్లమెంటు సభ్యులు డా. మేర్కోటి, టి. టి. డి. ధర్మకర్తల సంఘాధ్యక్షుడు శ్రీ పి. అన్నారావు, కార్యనిర్వహణాధికారి శ్రీ గోపాలరాజు, యితర అధికారులు నారాయణాద్రిని సందర్శించి పై స్థలాన్ని ఎంపిక చేశారు.

మూడుకోట్ల రూపాయల ఖర్చుతో నెలకొలుపబడే ఈ కేంద్రం ఆధ్వర్యంలో యోగాలు, వేదాలు, ఆయుర్వేదం, సంగీతాలపై పరిశోధనలు జరుగుతాయని గవర్నరు శ్రీ షా చెప్పారు.

సెప్టెంబరులో ఈ కేంద్రానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి శంకుస్థాపనోత్సవం జరుపవచ్చునని ఆయన తెలిపారు.

ఈ కేంద్రం స్థాపన విషయమై ప్రధానంగా చొరవ తీసుకున్నవారు గవర్నరు శ్రీ షా. విదేశీయులనుకూడా ఆకర్షించే అంతర్జాతీయ కేంద్రంగా దీనిని అభివృద్ధిపరచాలన్నదే ధ్యేయం.

ఈ కేంద్రానికి ఆర్థిక, సహకార సహాయాలు చేస్తానని శ్రీ అన్నారావు చెప్పారు.

సోవియట్ సబ్మెరీన్ దళాల ప్రాశస్త్యం

నూర్మాన్స్క్, జూలై 29: అణుశక్తితోనడిచే సోవియట్ సబ్మెరీన్‌దళం ఇంతకు ముందెన్నడూ లేనంత బలంగా ఉందని సోవియట్ నౌకాబలాధిపతి అడ్మిరల్ సెర్గీకోవ్ విస్పష్టపరచారని అన్నారు. ఆయన ఒక ఇంటర్వ్యూలో అన్న ఈ మాటలు సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక "ప్రావ్దా" నిన్న ప్రకటించింది. నిన్న సోవియట్ నౌకాబల దినోత్సవం.

రాష్ట్రపతి ఎన్నిక: త్రిదీప్ కుమార్ చౌదరి అభ్యర్థిత్వం దాఖలు

న్యూఢిల్లీ, జూలై 29: రాష్ట్రపతి ఎన్నికలో పోటీకి ప్రతిపక్షాలు నిర్ణయించిన అభ్యర్థి శ్రీ త్రిదీప్‌కుమార్ చౌదరి తరపున నేడు రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ బి. ఎస్. జెనర్జీవద్ద నామినేషన్ పత్రాలు అయింది.

శ్రీ చౌదరి అభ్యర్థిత్వాన్ని మార్క్సిస్టు పార్టీ, కాంగ్రెస్, స్వతంత్ర, సోషలిస్టు సంయుక్త సోషలిస్టు, ప్రగతి, జనసంఘం, బి. కె. డి., రివల్యూషనరీ సోషలిస్టుపార్టీల వారు బలపరుస్తున్నారు.

అస్పృశ్యత: కర్నాటకలో ప్రత్యేక పోలీసు విభాగం

బెంగుళూరు, జూలై 29: అస్పృశ్యత, హరిజనులను పీడించడం, వారిపై అత్యాచారాలకు సంబంధించిన కేసులను చూడటానికి ఇకపై పోలీసు సూపర్‌స్పెక్టరు జనరల్ కార్యాలయంలో త్వరలో ఒక ప్రత్యేక విభాగం నెలకొల్పబడనున్నది.

ఈ మేరకు పోలీసు ఐ. జి. ఒక ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపించారు.

ఐ. జి. శ్రీ సి. వి. ఎస్. రావు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ విభాగానికి పోలీసు సూపరింటెండెంటు ఆధిపత్యం వహిస్తారని, అయనకు సహాయంగా ఒక డెప్యూటీ సూపరింటెండెంటు, ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు, నలుగురు సబ్‌ఇన్‌స్పెక్టర్లు, నలుగురు హెడ్‌కానిస్టేబుల్స్, ఎనమండుగురు పోలీసు కానిస్టేబుల్స్ పని చేస్తారని తెల్పారు. హరిజనుల, షెడ్యూల్డ్ తెగలపై అత్యాచారాలకు సంబంధించిన క్షేత్రస్థాయిన, గడ్డు కేసులను చూడటం ఈ విభాగంయొక్క ప్రధాన కర్తవ్యంగా వుంటుందని ఆయన చెప్పారు. సమాజసేవకు, సాంఘిక సంక్షేమ శాఖమంత్రి, ప్రభుత్వం తనకు అప్పగించే ప్రత్యేక దర్యాప్తులను కూడా ఈ విభాగం జరుపుతుంది.

1973 ఆఖరువరకు మూడేళ్ళకాలంలో అస్పృశ్యతకు సంబంధించిన కేసులు 53, హరిజనులు పీడింపబడిన కేసులు 67, వారిపై అత్యాచారాలు జరుపబడిన కేసులు 99 కనుగొనబడ్డాయని, ఈ ఏడాది మొదట ఆరు నెలలలో 48 కేసులు కనుగొనబడ్డాయని శ్రీ రావు తెల్పారు.

అస్పృశ్యతా నిర్మూలన చట్టం క్రింద జూన్‌లో పది కేసులు వచ్చాయని, వీటిలో చాలావరకు హరిజనులు బాధపడుండి నీళ్ళు తోడుకోకుండా నిరోధించడానికి సంబంధించినవి ఆయన చెప్పారు.

పెట్రోలు వాడకం తగ్గుదల

న్యూఢిల్లీ, జూలై 29: 1973 జూన్‌తో అంతమైన 8 నెలల కాలంతో పోలిచూస్తే, గత ఏడాది నవంబరునుండి ఈ ఏడాది జూన్ మధ్యకాలంలో పెట్రోలు వాడకం 21.8 శాతం తగ్గింది.

పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ డి. కె. బరూవా నేడు రాజ్యసభలో శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్‌కు సమాధానంగా పై విషయాన్ని వెల్లడించారు.

కలకత్తా, జూలై 29: భారీవర్షాలవల్లగాలంగా నేడు కలకత్తా నుండి వెళ్లే ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాలనేకం ఆలస్యంగా బయల్దేరి వెళ్లాయి.

సైప్రస్‌లో శాంతి సాధనకు టర్కీ, గ్రీస్ ప్రధానులసమావేశం!

జనీవా, జూలై 29: సైప్రస్ శాంతి చర్చలు విఫలం కాకుండా కాపాడటం కోసం గ్రీస్, టర్కీ ప్రధానమంత్రులు జనీవాలో సమావేశం కావచ్చునని గ్రీక్ ప్రభుత్వ వర్గాల వారు రాత్రి ఏథెన్స్‌లో సూచించారు.

ఇక గ్రీక్ విదేశాంగమంత్రి జార్జి మావ్‌రాస్ యీ ఉదయం యిక్కడ విలేకరులతో మాట్లాడుతూ సైప్రస్ యుద్ధ విరమణ ఒప్పందాన్ని కిట్టుదిట్టంగా అమలు జరుపటం అంకారా వైఖరి మీద ఆధారపడి వున్నదన్నారు. అంకారా వైఖరి సుముఖంగా వుండే పక్షంలో, యుద్ధవిరమణ రక్షణకు వెంటనే అంగీకారం కుదిరినట్లేనని ఆయన అన్నారు.

ఈ ఉదయం వరకు జరిగిన చర్చలలో కుదిరిన ఒప్పందానికి అంకారా అంగీకరిస్తే మూడు దేశాల మంత్రులు తమ చర్చలను వెంటనే సమాప్తం చేయవచ్చునని శ్రీ మావ్‌రాస్ చెప్పారు.

అప్పుడు యీ మంత్రులు సుమారు ఒకవారం రోజుల్లో తిరిగి సమావేశమై ఒకరోజు మాత్రం చర్చలు జరిపి తరువాత సైప్రస్ వ్యవహారాలను నిపుణులకు అప్పగించటానికి వీలుంటుందన్నారు.

ఇది యిలా వుండగా న్యూయార్క్‌లోని సమైక్యరాజ్యసమితిలో జరుగుతున్న భద్రతా మండలి సమావేశం రేపటికి వాయిదావడ్డది.

జూలై 20 నాటి తన యుద్ధవిరమణ తీర్మానం అమలు కాకుండా విఫలం కావటాన్ని గురించి చర్చించేందుకు మండలి సమావేశం కావాలని సోవియట్ యూనియన్ అభ్యర్థించి వుంది.

రైతులకు తోడ్పడేందుకు సహకార పరపతి వ్యవస్థ కార్యకలాపాల విస్తరణ

న్యూఢిల్లీ, జూలై 29: పాలుపరి ఉత్పత్తి అవసరాలేగాక, భూములు, నాటి అభివృద్ధి గురించిన దీర్ఘకాలిక పెట్టుబడులలో కూడా రైతులకు సహాయ పడడానికిగాను మరింత విస్తృతస్థాయిలో పరపతి కార్యకలాపాలు సాగించే నిమిత్తం సహకార సంస్థలను సంఘటితంచేసి, సంసిద్ధంగా వుంచాలని రాష్ట్రాల సహకార మంత్రులు అంగీకరించారు.

మంత్రుల సమావేశాలు నిన్న, మొన్న ఢిల్లీలో కేంద్ర వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ షిండే అధ్యక్షతన జరిగాయి. సహకార సంఘాలకు బదలు ప్రణాళిక లక్ష్యాలు గురించి చర్చలు జరిగాయి.

సహకార సంస్థలు బుణాల వసూళ్లు మెరుగుపరచుకునేటట్లు రాష్ట్రప్రభుత్వాలు చేయగలిగితే రిజర్వుబ్యాంకు ఈ విషయంలో చేయగలిగిన సహాయమంతా చేస్తుందని మంత్రులకు రిజర్వు బ్యాంకు తరపున హామీ ఇవ్వబడినట్లు సమావేశ వర్గాలవారు వెల్లడించారు.

వినియోగదారుల ఉద్యమ విస్తరణ జరగాలనీ, వినియోగదారుల సహకార సంఘాల ప్రభుత్వ పంపిణీ వ్యవస్థలో ఇంకా విస్తృతమయిన పాత్రను నిర్వహించగలవని మంత్రులు భావించారు.

ఉత్పత్తిలో 20 శాతం సహకార రంగం ద్వారా పంపిణీ చేయించాలన్న "పెద్దమనిషి ఒప్పందం" ఆచరణలో పెట్టగలిగితే ఇది సాధ్యమవుతుందని కొందరు మంత్రులు సూచించారు.

ప్రతి రాష్ట్రంలోను సహకార సంస్థల మేనేజర్ల పదవులకు కేడర్లు సృష్టించాలని, ప్రొఫెసింగు—మార్కెటింగు జరిపే సహకార సంస్థలకు ఇంకా ఎక్కువసహాయం జాతీయ సహకార అభివృద్ధిసంస్థ అందజేస్తూ వుండాలని మంత్రులు అభిప్రాయపడ్డారు.

సహకార రంగానికి సంబంధించి శిక్షణ, విద్య విషయాలు పరిశీలించడానికి ఒక చిన్న సంఘం ఏర్పాటు జరగాలని సూచించారు.

మిజోరం సమస్యకు రాజకీయ పరిష్కారం: ముఖ్యమంత్రి సుముఖత

న్యూఢిల్లీ, జూలై 29: కేంద్ర పాలిత ప్రాంతమైన మిజోరంలో పరిస్థితి చాలా క్లిష్టంగా వుందనీ మిజో సమస్యకు రాజకీయ పరిష్కారమే మంచిదనీ తాము అభిప్రాయపడుతున్నారనీ ముఖ్యమంత్రి శ్రీ సి. చుంగా ఎత్తికూచారిలో అన్నారు.

అజ్ఞాత మిజోలతో మరితనాలు జరుపవలసిందని కేంద్రానికి సిఫారసు చేస్తుందుకు ఆయన లుక్కడికి వచ్చారు.

అజ్ఞాత మిజోల అత్యవసర వ్యవహారాల జాతీయ సంఘం అధ్యక్షుడు లాల్‌స్వామా కోర్కెల గత ఏప్రిల్‌లో తమను కలిసి కేంద్రంతో బేషరతు చర్చలు సూచించారనీ, ఆ విషయాన్ని తాము ఢిల్లీ నాయకులకు చెప్పామనీ, రాజకీయ పరిష్కారాన్ని ఎలా సాధించాలో కేంద్రమే నిర్ణయించాలనీ ఆయన అన్నారు.

జూన్ 25 నుండి కనిపించకుండాపోయిన ముఖ్యమంత్రి కుమారుడు తిరుగుబాటు దారులతో చేరాడనీ, ప్రస్తుతం సైనికశిక్షణ పొందుతున్నాడనీ తెలుస్తున్నది.

అమెరికా అధ్యయనం: భారత్‌లో క్రిమి పరిశోధనలు: శాస్త్రజ్ఞుల ఆందోళన

న్యూఢిల్లీ, జూలై 29: ప్రపంచ ఆరోగ్య సంస్థ చేత, లేదా అసంస్థ అధ్యయన భారత్‌లో అతి రహస్యంగా జరుగుతున్న కొన్ని శాస్త్రపరిశోధనలపట్ల దేశంలోని శాస్త్రజ్ఞులు కలత చెందుతున్నారు.

అంతా ఏదో హడావుడిగా తొందరతొందరగా పరిశోధనలు, ప్రయోగాలు జరగడం అమెరికా ప్రభుత్వ సంస్థలు వీటికి పెట్టుబడి పెట్టడం, మీదు మిక్కిలి వీట పరిణామాలు అమెరికా సైన్యానికే దక్కుతున్నట్లు కన్పించడం ఈ కలవరానికి ముఖ్య కారణాలంటున్నారు.

అమెరికా సంస్థలూ, ముఖ్యంగా రక్షణ రంగాల వారు అమెరికా రాయబారి కార్యాలయం అదీనంలోవున్న రూపాయి నిధులను, నిర్వహణకు నిర్వహించే సంస్థలకు పి. ఎల్. 480 కార్యక్రమాల పరంగా వచ్చిన అధికారాలను వినియోగించడం జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

ప్రపంచ ఆరోగ్యసంస్థ రాని, భారత వైద్య పరిశోధన మండలికాని, కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖాని అనుమతిగాని లేకుండా ఈ పరిశోధనలు సాగుతున్నట్లు తీర్పరులం లేదు. ప్రస్తుతం నాటివంటి పరిణామాలు సమాధానాలు రావడం లేదుకూడా. ఆపరిశోధనలలో పై వారికి సంబంధంవుంది.

న్యూఢిల్లీలోని దోమలకు సంబంధించిన యూనిట్‌లోను, బొంబాయి ప్రకృతిశాస్త్ర నుండలిలోను, జోద్‌పూర్‌లోని సుశిక్షితా నిర్మాణాన కేంద్రంలోను అమెరికా పరిశోధనలు సాగాయి. బహుశా అవి పూర్తి అయినట్లేనా కూడా.

తమ పరిశోధనల సంగతి పత్రికలవారికి చెప్పవద్దని తాము ప్రపంచ ఆరోగ్యసంస్థ వైద్య పరిశోధన సంస్థ సమాచారం చెప్పకూడదని డైరెక్టర్ జనరల్‌చే ఆదేశించబడినట్లు న్యూఢిల్లీ యూనిట్ అధికారి డాక్టర్ రాజేంద్రపాల్ తెలియజేశారు. ఈయనే జనసంఘానికి చెందిన వ్యక్తి.

అక్కడ జరుగుతూన్న పరిశోధనలు, ప్రయోగాలు క్రిమి యుద్ధానికి కూడా వినియోగ పడగలవని ఢిల్లీలోని కొందరు ప్రముఖులు భావిస్తున్నారు. అమెరికా సైన్యానికి చెందిన క్రిమి యుద్ధపరిశోధన విభాగం పోత్సాహ ప్రోత్సాహాలు ఈ పరిశోధనలకు వుండడం ఈ సందర్భంలో గమనార్హమంటున్నారు.

కొన్ని దేశాలు అనుమతించని రసాయనిక పరిశోధనలకు ప్రయోగాలకు భారత్ ఒక కేంద్రంగా వినియోగించ బడుతున్నదని కొందరు శాస్త్రజ్ఞులు విమర్శిస్తున్నారు.

కలకత్తాలోని నారంగ్యాల్ (పంజాబ్) లోను జాన్‌హాప్కిన్స్ వైద్యకేంద్రాలలో జరుగుతున్న పరిశోధనలు గురించి కూడా ఎవ్వరూ ఏమీ చెయ్యడంలేదు.

సలసట వెళ్లే పక్షుల ద్వారా భారత్‌కు చేరే అంటు వ్యాధుల గురించి పరిశోధనలకు బొంబాయి సంస్థను ప్రపంచ ఆరోగ్యసంస్థ వినియోగించుకొంటున్నట్టుగా. అమెరికా సైన్యం చెడ్డత్తు ఏటికో వుంది.

అలా వలసవెళ్లే పక్షులు భారత్‌అంతటా వ్యాధులు వ్యాపింపజెయ్యగలవని సోవియట్ శాస్త్రజ్ఞుడు డాక్టర్ నెట్టికి ప్రకటించి వుండడం ఈ సందర్భంలో గమనార్హం.

రోగనిర్ధారణ నిర్మూలనకు ఉపయోగపడగల వాక్సిన్‌ను అమెరికాలోని వాల్టర్ రీడ్ సైనికాస్పత్రి పరిశోధన సంస్థ సమకూర్చి పెట్టగలదని అంటే ఇతరదేశాలలోని వ్యాధులు గురించి అమెరికాకు ఎంత క్షుణ్ణంగా తెలుసునో వూహించవచ్చు వంటున్నారు.

భారతదేశంలో "యెల్లో జబ్బు" ఎన్నడూ లేకపోయినప్పటికీ దానికి సంబంధించిన పరిశోధనలను పెద్ద పెట్టున ఢిల్లీ సమీపాన కల సోనేపట్‌లో ప్రపంచ ఆరోగ్య సంస్థ అధ్యర్యాన జరుపనున్నారట.

ప్రపంచ ఆరోగ్యసంస్థ, కేంద్ర ఆరోగ్య శాఖతో కలిసి జోద్‌పూర్‌లో దోమల నిర్మూలన ప్రయోగాలు కొన్నింటిని జరుపుతున్నది. క్రిమిసంహారక అవుషధాలను వెదజల్లడానికి యు. ఎల్. వి. అనే పద్ధతిని వినియోగిస్తున్నది.

యు. ఎల్. వి. అనే ఈ పద్ధతిలో కొద్దిపాటి క్రిమిసంహారక మందును అనేక లక్షల బొట్లుగా మార్చి విమానాలనుంచి చల్ల వీలవుతుంది. దీనికి అమెరికా సహాయం వుంది.

వ్యాధులు కలిగించే క్రిములనుకూడా ఇదే పద్ధతిలో చల్లుతారని ప్రచారులు అంటారు.

యు. ఎల్. వి. పద్ధతిని మొదట థాయ్‌లాండులో అమలుపరచి పరిశోధనను 18 నెలల క్రితం జోద్‌పూర్ ప్రాంతానికి మార్చామని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. భారత్ అణుశక్తి పరీక్ష జరిపిన చోటుకు ఇది చాలా దగ్గరలో వుంది.

జోద్‌పూర్ నుంచి తెంగుళూరుకు పరిశోధనలు మార్చుతున్నారట. మరి ఇందుకు గల కారణ మేమిటో తెలియడంలేదు.

వనస్పతి కంట్రోలు తొలగింపు అసాధ్యమని శ్రీ సుబ్రమణ్యం

న్యూఢిల్లీ, జూలై 29: వనస్పతి నూనె లపై కంట్రోలు తొలగించేందుకు వీలులేదని కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభలో తెలియచేశారు.

వనస్పతిపై కంట్రోలు తొలగిస్తే మార్కెట్‌లో నూనె దొరకడం కష్టమై, పంట నూనెల ధరలు మరీ పెరిగే ప్రమాదం ఉన్నదన్నారు. ఇందుకు వనస్పతి ఉత్పత్తిదారులు ముడినూనెను కొనేందుకు మార్కెట్ మీద పడటమే కారణమని శ్రీ ఎన్. ఆర్. దామాని వేసిన ఉపప్రశ్నకు సమాధాన మిచ్చారు.

వనస్పతి ఉత్పత్తికిగాను కొంత పరిమాణంటనూనెలను దిగుమతి చేసుకునే కార్యక్రమం ఒకటి ఉన్నదని, కాని విదేశీద్రవ్యం తగినంతగా అభించనందున అది గిరాకీకి తగినంతగా ఉండదని శ్రీ ఎన్.కె.పి.సాల్వేకు సమాధానమిచ్చారు.

అంతకుముందు వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ బి.పి.మౌర్య శ్రీ తరుణ్ గొగోయి మరికొందరు అడిగిన ప్రశ్నకు సమాధానంగా దేశంలో వనస్పతి కొరత ఉన్నదని, ఉత్పత్తిలో కొంతభాగం దీనికటేజిజారుకు తరలింపబడుతూ ఉండవచ్చునని పేర్కొన్నారు. దీనిని అరికట్టేందుకు ప్రభుత్వం చేయదగిన దంతా చేస్తామన్నారు. నెలకు 50 వేల టన్నుల వనస్పతి కావలసిఉండగా, జూన్‌లో ఉత్పత్తి 17600 టన్నులు మాత్రమే నన్నారు. ఏప్రిల్‌లో 40వేలటన్నులు, మేలో 35 వేల టన్నులు వనస్పతి ఉత్పత్తి అయిందన్నారు.

తగినంత వనస్పతి ఉత్పత్తి కి ఏర్పాట్లు చేసి, నూనెగింజల ఆయిల్ ధరలపై కంట్రోలు అమలుజరపాలన్న శ్రీ రఘు నందన్‌లాల్ (సాం) సూచన ఆలోచించదగినదే నని మంత్రి అన్నారు.

కందసారి షుగర్ మిల్
పెనములు — రోలర్లు



ఈ పెనములు మాచే చేసికి వీలుపడునటువంటి స్వభావము తగిన బలము గల వీడులో చేయబడినవి. ఇందు కార్బన్ 3శాతంన్నూ, సిలికాన్ 4 శాతమున్నూ ఉండేలా చేయుట వలన, యీ పెనములు మన్నిక మామూలు వీడుతో చేసిన పెనములకు రెట్టింపు కాలము పనిచేయును. మా వద్ద 54", 42", 36", 30" అంగుళముల వ్యాసములు గల, మందములు, లోతులు పైన చూపబడిన బొమ్మలో వలె అన్నిటికి ఒకే విధముగా నుండును.

ALLOY CASTINGS లో
రోలర్లు తయారు చేయుట మా ప్రత్యేకత

ప్రతాప్ ఇండస్ట్రీస్
ఇంజనీర్స్ అండ్ కంట్రాక్టర్స్
షోరూము: ఫోన్: 74324
తాళ్ళపల్లి మార్కెట్టు,
బాబూ రాజేంద్రప్రసాద్ రోడ్డు,
విజయవాడ—1
గ్రామ్స్: "సాంద్రి"
వర్క్స్ & ఆఫీసు:
పి. నీలిపాలెం,
విజయవాడ—5
ఫోన్: 84—34
(రామవరప్పాడు)

గంటల సంచాంగం

శ్రీ ఆనంద సం. శ్రావణ శుద్ధ ద్వాదశి 1974 జూలై 30 మంగళవారం శుద్ధ ద్వాదశి రా. 2—17, జ్యేష్ఠ న. 10—41, వర్జ్యం సా. 7—36 ల 9—23 కు.

1974 జూలై 31 బుధవారం శుద్ధ త్రయోదశి తె. 4—34, మూల న.1— 25, వర్జ్యం సా.11.38 ల 1— 25 కు. వర్జ్యం రా. 12— 11 ల 1—59 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1903—1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము.)

శ్రీ ఆనంద సం. శ్రావణ శుద్ధ ద్వాదశి మంగళవారం

శ్రీ జయప్రకాశ్ నారాయణ హెచ్చరికలు

శ్రీ జయప్రకాశ్ నారాయణ తమ ఉద్యమం కొనసాగించటానికే గట్టిగా నిశ్చయించుకున్నట్లు జెంషెడ్‌పూర్‌లో ఆయన చేసిన ప్రసంగాలు సూచిస్తున్నాయి. శ్రీ నారాయణ ఉద్యమానికి సంబంధించిన వార్తలు తరుచు వెలువడుతూనే ఉన్నాయి. ఆయన వైఖరినీ, విధానాన్ని ఖండించే వ్యాఖ్యలు కూడా తరుచు వెలువడుతూనే ఉన్నాయి. అయితే, బీహారులో తప్ప దేశంలో ఇంకెక్కడా శ్రీ జయప్రకాశ్ నారాయణ ప్రారంభించి నటువంటి ఉద్యమం చప్పుళ్లు పొడమూపటంలేదు. అసలీ తతంగానికి సాలనన్న వినాదాన్ని బలపరచనిదారు ఎందరో ఉండరు. దేశంలోని పరిస్థితులు, అందులోనూ బీహారులో కనిపించేని, చాలా ప్రమాదకరంగా ఉన్నాయని గుర్తించనివారు కూడా ఎందరో ఉండరు. బీహారులో సర్వోదయ నాయకుడే ఉద్యమానికి మంచి ప్రచారం లభిస్తోందని అంగీకరించవచ్చు ఆ రాష్ట్రం ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ శ్రీ జయప్రకాశ్ నారాయణ తమ ఉద్యమాన్ని విరమించుకున్నట్లయితే రాజీనామా చేస్తానని కూడా అన్నారు. దీనంతటినీబట్టి దేశంలో తక్కిన రాష్ట్రాలలో లేని పెద్ద సమస్యలు కొన్ని బీహారు ప్రజలని పీడిస్తున్నాయని ఊహించవలసి వస్తోంది. రాజకీయ ప్రచారంలో వాస్తవానికి చాలా దూరంగా ఉండే నినాదాలు, వాగ్దానాలు వినిపిస్తూనే ఉంటాయి. సర్వోదయ నాయకుడి ఉద్యమం వాస్తవానికి దూరంగా ఉందనే వారు ఎందరో తమ వర్గాలు చేసే ప్రచారం ఎటువంటిదో గుర్తించిపోతూ ఉంటారు. ఇటువంటివారికి శ్రీ జయప్రకాశ్ నారాయణకి లేదా ఏమిటంటే ఆయన నిజాయతీని నిజంగా శంకించేవారు ఎందరో ఉండరు. ఆయనని ప్రత్యేకంగా రూపించే వారి భయాలు చాలా పెద్దవో వారు వాడేభాష తీవ్రతే తెలుపుతుంది. బీహారులో ఎన్నో పరిశ్రమలు ఉన్నాయి. కేంద్రంలో మంచి పలుకుబడికలవారు కొందరు ఈ రాష్ట్రానికి చెందినవారే. బీహారుకి చెందినవారు కూడా అక్కడి ప్రజల అభివృద్ధికి అడ్డుపడరు. కాంగ్రెసు పార్టీనాయకులు వీలయినంత త్వరలో సర్వోదయ నాయకుడితో సంప్రతింపులు జరిపి బీహారులోని పరిస్థితిని ఉపశమింపచెయ్యటానికి ప్రయత్నించటం మంచిది.

అనంతపురానికి మధ్య పెన్నార్ నీటి పథకం

(స్వకీయ విలేఖరి)

అనంతపురం, జూలై 29: అనంతపురం పట్టణానికి మధ్య పెన్నార్ దక్షిణ కాల్వ నుండి నీరు సరఫరా చేయడానికి నిర్ణయం జరిగింది.

జిల్లాకలెక్టరు శ్రీ టి. బాలకృష్ణన్, ప్రజారోగ్యశాఖ చీఫ్ ఇంజనీరు యిటీవల హైదరాబాద్‌లో మున్సిపల్ పరిపాలనాశాఖ మంత్రిని కలుసుకొని, అనంతపురానికి నీటి సరఫరా పథకాలను గురించి చర్చించిన మీదట పై నిర్ణయం తీసుకోబడింది.

ఈ నిర్ణయం ప్రకారం యిక్కడి ఎగువ కాల్వ కాలనీ దగ్గర మధ్యపెన్నార్ దక్షిణ కాల్వ నీటిని నిల్వచేసేందుకు ఒక జలాశయం నిర్మించబడుతుంది. దక్షిణ కాల్వకు మూసివేసే సమయంలో దానినుండి నీటిని ఇక్కడ నిల్వచేస్తారు. ఎండాకాలంలో ఈ నీటిని పట్టణానికి సరఫరా చేస్తారు.

ఈ పథకం అమలుజరిగేటప్పటికి కొంత వ్యవధి పడుతుంది. గనుక ఈలోగా మధ్య పెన్నార్ దక్షిణ కాల్వ నీటిని తడక లేరులోకి వదలి, నీటిని అక్కడ నిల్వచేసి, అక్కడినుండి పట్టణానికి సరఫరా చేసేందుకు నిర్ణయించారు.

ప్రస్తుతము తడకలేరులోని రెండు బావులనుండి పండమేరులోని మరో రెండు బావులనుండి అనంతపురం పట్టణానికి 4 లక్షల గ్యాలనుల నీరు సరఫరా చేస్తున్నారు.

అనంతపురం పట్టణ జనాభా 80072. పట్టణానికి రోజూ వచ్చేనీరు సరాసరి 20 వేలు. పట్టణానికి మొత్తం 25 లక్షల గ్యాలనుల నీరు అవసరం. పంచనీటికొరత తీవ్రంగా వుంది. (స్వ. వి.)

తూర్పు కృష్ణాలో వర్షంలేక వరినాట్లు జాగు

మచిలీపట్టణం, జూలై 29: తూర్పు కృష్ణా జిల్లాలో ధాన్యం పండించే మొత్తం 460 వేల ఎకరాలలో 30 శాతం నేరమాత్రమే భువటవరకు నాట్లు పూర్తయినవి. నిడుదు ఇదేలోపం 60 శాతందాకా వుండనది. ప్రస్తుత పరిస్థితికి కారణం వరాభావం, ఎరువుల కొరత అని వ్యవసాయశాఖ అధికారులంటు ధైర్యకరు శ్రీ ఎం. కె. ఎస్. ఆశీర్వాదం తెలిపారు. రైతులు అధికమంటి విత్తే వరి విత్తనాలను రసాయన పద్ధతి ఉపయోగించడం లేదని చెప్పారు.

పొదుపు, ప్రావిడెంట్ ఫండ్ మొత్తాలపై వడ్డీరేటు పెంపు

న్యూఢిల్లీ, జూలై 29: బ్యాంకు రేటును, బ్యాంకు డిపాజిట్ రేట్లను జూలై 22 వ తేదీన పెంచిన కారణంగా ప్రావిడెంట్ ఫండ్, చిన్న పొదుపు సెక్యూరిటీలు, పోస్టాఫీసు కాలవ్యవధి డిపాజిట్‌లపై కూడా వడ్డీ రేట్లను ప్రభుత్వం పెంచింది.

పోస్టాఫీసు కాలవ్యవధి డిపాజిట్‌లపై కొత్త వడ్డీరేటు ఈ నెల 23 వ తేదీ నుంచి అమలులోకి వస్తాయి. వీటిలో ఏడేళ్ల జాతీయ పొదుపు సర్టిఫికెట్లకు వార్షికపరి జారీ చేసినవాటికి వడ్డీరేటు రెండు శాతం, రెండవసారి, మూడవసారి జారీ చేసినవాటికి ఒక శాతం పెరుగుతుంది.

పోస్టాఫీసు కాలవ్యవధి డిపాజిట్‌లపై సవరించిన వడ్డీరేటు 1974 ఆగస్టు ఒకటవ తేదీ నుంచి అమలులోకి వస్తుంది. ఇప్పటికే ఈ ఖాతాలపై వడ్డీరేటు 6¼ శాతానికి పెంచబడింది. ఇది, 10, 15 సంవత్సరాల ఆర్కెంట్‌లకు కూడా ఈ నెల 23 వ తేదీ నుంచి తగు బోనస్ చెల్లించబడుతుంది.

వార్షికపరి జరపకుండా ఏడేళ్ల జాతీయ పొదుపు పత్రాలలో ఆదాయం పన్ను పరిధిలో వడ్డీ రేటు 8.25 శాతం నుంచి 10 శాతానికి పెంచబడింది. పైన పేర్కొన్న పథకంగానే రు. పొదుపు పథకానికి మాత్రమే వర్తిస్తుంది.

పోస్టాఫీసు కాలవ్యవధి డిపాజిట్‌లపై కొత్త వడ్డీ రేటు లు లు వుంటాయి:

ఏడాది—8 శాతం. రెండేళ్ళు—8½ శాతం. మూడేళ్ళు—9 శాతం. ఐదేళ్ళు—10 శాతం.

ఐదేళ్ల పోస్టాఫీసు రికరింగ్ డిపాజిట్లపై (ఆవర్తన) మొత్తాలపై వడ్డీ రేటు 9¼ శాతం. ఇప్పుడు వున్న ఖాతాలపై కూడా ఈ జూలై 23 నుంచి లెక్కకట్టి బోనసు ఇవ్వబడుతుంది.

పి. టి. డి. పథకం (కిందకు వచ్చే డిపాజిట్లు 1973 నవంబర్ ఒకటవ తేదీ నుంచి 10 సంవత్సరాల ఖాతాగానే తీసుకోబడుతున్నాయి. వీటికి ఆదాయం పన్ను విధింపు విషయంలో లిమా ప్రీమియంను జయించాలని ఇంకా పథకం సంకల్పిస్తున్నది.

నిర్బంధం డిపాజిట్ పథకం వివరణ

న్యూఢిల్లీ, జూలై 29 ఉద్యోగుల అదనపు వేతనాలు, కరువుభత్యాలకు సంబంధించిన నిర్బంధ డిపాజిట్ పథకం గురించి ఏ రకమైన వివరాలూ అందుబాటులో లేవని ఆర్థిక మంత్రిత్వశాఖ అధికారులు తెలియచేస్తున్నారు.

నెలకు సుమారు నాలుగు వందలరూపాయల కంటే తక్కువ ఆర్జిస్తున్న ఉద్యోగులకు యీ పథకంనుంచి మినహాయింపులూనికి నిర్ణయం తీసుకోనబడిందని 'ఒక ఢిల్లీ వార్తా సంస్థ' ప్రకటించిన వర్తమానం. సరికాదని అధికారికంగా తెలియజేయబడింది.

ఈ పథకంయొక్క పటుత్వాన్ని తగ్గించే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదనిగూడా యీ ప్రకటన పేర్కొన్నది. వర్తమాన సంవత్సరంలో రు. 450 కోట్ల స్థంభించిన విధింపు విషయంలో లిమా ప్రీమియంను జయించాలని యీ పథకం సంకల్పిస్తున్నది.

మద్రాస్‌లో గుప్తధనంకై వేట: జులైలోరు.26లక్షలుపట్టివేత

మద్రాస్, జూలై 29: ఆదాయపు పన్ను రహస్య సమాచార సిబ్బందిగా నిజాగంవారు ఈ నెలలో జరిపిన దాడులు, సోదాలలో దాదాపు 26 లక్షల రూపాయల గుప్తధనం బయటపడింది. తొమ్మిది మందికి చెందిన 15 గృహాలపై జరిపిన దాడుల ఫలితంయిది.

లాయర్లు, డాక్టర్లు, చార్టర్డ్ అకౌంటెంట్లు మున్నగు స్వయం ఉపాధిచ్ఛత్తులలోని వారి కార్యకలాపాలపై విమానాలు ఈ దాడులు జరిపారు. ఆదాయపు పన్ను గానీ, సంపద పన్నుగానీ యిమంతగా కూడా చెల్లించని ఒక న్యాయవాది యింటిపై జరిపిన దాడిలో పదిలక్షల రూపాయలకు పైగా గుప్తధనం బయటపడింది.

దక్షిణ ఆర్కాటుకు చెందిన సర్జిన్ వ్యాపారి లిద్దరిపై జరిపిన దాడుల ఫలితంగా వారి ఆదాయం మూడు లక్షల రూపాయలుగా వుండవచ్చని అంచనా వేయబడింది. అయితే వీరి అసెస్మెంటేలేదు.

మద్రాస్‌లోని ఒక సినీ యాక్టర్ గృహాన్ని సోదా చేయగా లెక్కలలో చూపబడని నెల్లింపులు, ఆస్తులు మూడులక్షల రూపాయల వరకూ వున్నట్లు తేలింది.

మూడులక్షల రూపాయల విలువగల ఆస్తి శామందు ఒకరు అసలు ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయని ఉదంతం ఒకటి బయట పడిందనీ, పన్నులవలలో చిక్కుకోకుండా బాగా సంపద ఆర్జించి మూడులక్షల రూపాయలు పెట్టుబడి పెట్టిన ఒక జ్యోతిష్కుణ్ణి కూడా పట్టుకోవటం జరిగిందనీ అధికారులు వెల్లడించారు.

ఇద్దరు 'ఎస్టేటు' యజమానుల, వడ్డీ వ్యాపారులకు సంబంధించిన 7 గ్రూపులు సోదా పరుగా వారి ఆస్తులు అసలు విలువకన్న చాల తక్కువగా చూపబడినట్లు, వారి ఖర్చులు అసలు ఖర్చుల కన్నా చాల తక్కువగా పేర్కొనబడినట్లు తేలిందని అధికారులు అన్నారు.

గుప్తధనం కోరకు తాము ప్రారంభించిన వేటలో ఖాళీగోడవున్‌లను పోలిపెట్టుకొని వ్యాపారులకు బ్యాంకులు అప్పులిచ్చిన సందర్భాలు బయట పడ్డాయనీ, కొన్ని సందర్భాల్లో యువబద్ధ అప్పులు గోడవున్‌లో వున్న విల్వల విలువకన్న చాల ఎక్కువగా వున్నాయనీ వారు వెల్లడించారు.

దినఫలం

30—7—1974 మంగళవారం

భ. సం. 1896 శ్రావణ మాసం—8

* మేషం:— మీ కార్యక్రమాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.
* వృషభం:— ప్రయోజనంలేని శ్రమకు గురికాగలరు. ప్రయాణాలు వాయిదా పడతాయి.
* మిథునం:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. మీ ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి.
* కర్కాటకం:— ఇతరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు. దైవకార్యాలు నెరవేరతాయి.
* సింహం:— వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.
* కన్య:— ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.
* తుల:— అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు.
* వృశ్చికం:— భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు బాగుంటాయి. కుటుంబ సంతోషం లభిస్తుంది.
* ధనుస్సు:— అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది.
* మకరం:— మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు.
* కుంభం:— ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.
* మీనం:— వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకోవటారు. ప్రయాణాలోచనలు చేస్తారు.

—మహేష్

సుందరకాండ

—యామిజాల పద్మనాభస్వామి

66 వ సర్గ

ఏవముక్తో హనుమతా
రామో దశరథాత్మజః
తం మణిం హృదయేన్యస్త్వా
రురోద సహలక్ష్మణః 1
తంతు దృష్ట్వా మణిం శ్రేష్ఠం
రాఘవ శ్శోకకర్శితః
నేత్రాభ్యా మశ్రుపూర్ణాభ్యాం
సుగ్రీవమిద మబ్రవీత్ 2
దశరథరాముడు హనుమంతుని వల్ల సీతా వృత్తాంతం విని శిరోమణిని గుండెపై ఉంచుకుని విలపించాడు. అన్న విచారం చూసి తమ్ముడు లక్ష్మణుడు దుఃఖాన్ని ఆపుకోలేకపోయాడు. తరవాత రాముడు ఆ మణిని నిదానించి చూసి దుఃఖముతో ఉడికిపోతూ నీటి కడవల్లా ఉన్న కళ్లతో సుగ్రీవుణ్ణి చూసి యిలా అన్నాడు.

యదైవ దేవ స్రపతి
స్నేహాద్వత్సల్యత్వ సత్సలా
తథా మమాపి హృదయం
మణి శ్రేష్ఠస్య దర్శనాత్ 3
దూరము చూడగానే అవు లాగా యీ శిరోమణిని చూడగానే నా మనస్సు స్నేహప్రభావములో కరిగిపోతూంది.

(మనస్సులో ముడిపడిన స్నేహం ఆతాటిది.)

మణిరత్న మిదం దత్తం
వైదేహ్యా శ్శ్వశురేణ మే
వధూకాలే యథా బద్ధ
మధికం మూర్ధ్ని శోభతే 4
మా మామ జనకమహారాజు వివాహ సమయములో యీ రత్నాన్ని కూతురుకి శిరో భూషణగా అలంకరించాడు. ఆనాటి నుంచి యిది ఆమె తలపై నిజంగా శిరోమణిగానే శోభిస్తూంది.

(సశేషం)

ఉపాధ్యాయుల పోస్టుల కొనసాగింపు: ఎం. ఎల్. సి. ల ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 29: ఆంధ్ర, తెలంగాణాలోని అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో 1966—67 సంవత్సరంలో మంజూరుకాబడిన సెకండరీ, భాషా పండితుల, మరియు బి. ఇడి. ఉపాధ్యాయుల పోస్టులను ప్రభుత్వం 1974—75 సంవత్సరములకు కంటిన్యూచేస్తూ ఉత్తరువులు జారీచేసిందని శాసనమండలి సభ్యులు శ్రీయుతులు సింగరాజు రామకృష్ణయ్య, మారుపు బాలకృష్ణమ్మ, డి. శివరామరాజు, ఎం. జి. మాణిక్యారావు ఒక సంయుక్త ప్రకటనలో తెలియచేశారు.

ఈ పుత్రరువుద్వారా ప్రభుత్వం స్థానిక, సంస్థల ఎయిడెడ్ మేనేజిమెంట్ క్రింద పని చేస్తున్న 600 మంది బి.ఇడి.లను, 1510 మంది సెకండరీ గ్రేడు, మరియు భాషా పండితులు జీతాలు పొందేందుకు అవకాశం కల్పించిందని వారు ఆ ప్రకటనలో తెలియజేశారు.

ప్రభుత్వం ఇప్పటికే ముందైనా సరాసరిగా పోస్టులు కంటిన్యూ చేస్తూ, సక్రమంగా పుపాధ్యాయులకు నీ నెల జీతాలు అందించే పరిస్థితి కల్పించాలని వారు తమ ప్రకటన ద్వారా ప్రభుత్వానికి తెలియజేశారు.

ఎం. ఇడి. డిగ్రీ హోల్డర్లకు అడ్వాన్సు ఇంక్రిమెంట్లు 3—4—72 నుండి అమలులోకి వచ్చునని 16—3—68 లోగా ఈ అడ్వాన్సు ఇంక్రిమెంట్లు మంజూరు పొందిన వారికి మాత్రమే పరిమితమన్న అభిప్రాయం సరికాదని ప్రభుత్వం తమ పుత్రరువు ద్వారా తెలియజేసిందని కూడా వారు తెల్పారు.

తాగిన ఈ అడ్వాన్సు ఇంక్రిమెంట్లు పొంది తరాత నిలిపివేయబడిన వారికి తిరిగి కొనసాగబడలేదని, వారికి బకాయిలు బకాయిలు లేదా వారిముందే రికవరీ చేయబడిన మొత్తం వారికి తిరిగి మంజూరు చేయాలని ప్రభుత్వం పన్నుపరమైన పుత్రరువుల జారీ చేసిందని ఈ ప్రకటనలో తెలియజేశారు.

పశుపుల దొంగల పట్టివేత

ప్రొద్దుటూరు, జూలై 28: కమలాపురం ఎస్.ఐ. శ్రీ జి. శ్రీనివాసరెడ్డి నలుగురు పశుపుల దొంగలను పట్టుకొని, వారిని కమలాపురం జుడిషియల్ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేటు కుందు హాజరుపరిచారు. దొంగలను జుడిషియల్ కస్టడీలో వుంచవలసిందిగా మేజిస్ట్రేటు ఆదేశించారు.

మాడూరిసమస్య

పళుమెల్లరోడ్డు

(10రూ.లు బహుమతిపొందినలేఖ.)

మా వూరి రోడ్డు 1924 నాటి పరిస్థితిని తలిపేట్టున్నాయి. నుట్టి రోడ్డు, తప్ప లేవు.

పులిమే రాజారావు, వెంకట రాజు గారి కుమారుడు, ఎతుమెల్ల, అమలాపురం. తాలూకా, తూ. గో. జి.

అయ్యో! పాపం!!

పెద్దవాళ్లను చూసి నవ్వడం ఎంత సహజమో, అయ్యో అనక పోవడం అంత తప్పు, 'నువ్వు పడివుంటే నీకు తెలిసేది, 'అందా మధ్య ఒక స్నేహితురాలు. జారి పడింది. నువ్వులాగే ఎలా పడ్డావోయ్? అని పరామర్శిస్తే, అసలు అన్నమాట అది. నిజమే. అందుమరీ చిన్నవుంటే యిలాంటి నవ్వడం, తెలివిగా కొట్టి పారెయడం, బాధ్యతా రహితంగా మాట్లాడేయడం,— ఎంత గొప్పిస్తాయో అర్థం అవుతుంది. నా స్నేహితురాలు కొడుకుని అస్పత్రికి తీసుకెడుతోందిట. చేయి పట్టుకు నడుస్తున్న నాలుగేళ్ల పెద్దవెత్తిన కాడగెళ్ళు టోపీలా వుంది. కనిపించిన వాళ్లంతా యిదేమిటా అని నవ్వడమే కాదు గిచ్చేమీరా వో మొట్టికాయ వేయిడంటు, కళ్లు నీళ్లు నర్వంతం అయింటే అవమానానికి, ఇదంతా విన్నాక నాకూ దవ్వేస్తుంది. 'ఇంతకీ నువ్వు కాడగిస్సు వెత్తిన టోపీ ఏమిటి నా ముఖం' అన్నాను. అంతే ఏడ్చేసింది. కీకూ వేలా కోపంగా వుంది ? అసలే జెంగతో నేనస్తే. సరదాగా అడుకుంటున్నాడు కదా అని పూరుకున్నాం. తాళ్లగోతల దూర్చిపాడు. ఎంతకీ పూడ్చ రాదు. అంచేత అస్పత్రికి తీసుకెళ్తున్నాం. అంది కిట్టు. ఎర్రకుంటూ. ఎమి రోంగ, భయం, అజ్ఞం చేసుకోవచ్చు. కాని ఈ సంఘటన అలాంటిది. అంతా నవ్వేరు. నిజంగా ఎదుటివారి మనస్సులు నొప్పిస్తా నువ్వు ఆలోచనా లేకుండా ఎలా ప్రశ్నలు మీద్దాలో కొందరు —ఆలోచిస్తే అత్యంగం ఈ మా పెద్ద మనిషి వాడుకు 'ఎవరేశ ముక్కు ముఖం తెలియని వాళ్ళ' (స్వాతి కాలువిరిగి హాస్పిటల్‌లో చేశారు. తెప్పించిన ప్రాణం పోగిసాయింది కాబోలు 'అబ్బే— యీ హాస్పిటల్‌వాళ్ళు, కాలు మెలితిరిగి చచ్చాను. ఎరిగిన 'దిల' అని ఇంకుతో రాసేయాలనివుంది' అంది కసిగా. ఎదుటి వారికి సానుభూతి చూపించడం ఒక ఎత్తు. ఈ సానుభూతిని ప్రాణపదంగా తలుచుకుని ఉండరిఎత్తు. నడ్డాను మ్మల్లో అంటూంటే ఎలా ?నువ్వులవ్? చూసుకోలేక పోయావా? పెద్దవాళ్ళు నువ్వు కేమిస్తే? అంటూ అడుగుతూ వుంటారు. ఇలాంటి ప్రశ్నలూ వాడు. అడిగేవాళ్ళకి —ఇది అడగొచ్చు? అడక్కూడదా? అన్న ఉదరణ వుండదు. మీ ఉద్యోగం, మీ దుస్తులు, మీ కుటుంబ సమస్యలు అన్నీ వాళ్ళకి కావాలి! పోనీ అని ఇది— ఉట్టి పిచ్చా పాలం కాదు—అదోకరకం కసుపు. పేరుప్రస్తావ్యత ఇలా వుంటుంది. ఈ మధ్య వో స్నేహితురాలికి వ్యక్తి మీ ఫాదర్ కదా? ఎలా వుంటుంది? అని అడిగితే అమాంతం మీదుపడి కరవాలని పిస్తుంది అన్నాడు. నాకోసిలోనిస్ ఫ్రెండు వుండేది. ఫోటోగ్రఫీ పిచ్చి. 'వస్తుడు ఫిల్ము యివ్వడాని కెళ్లినా వెధవ నవ్వు నవ్వి డార్క్ రూమ్‌లో కెళ్లి ఏం డెవలప్ అవుతుందో, చూద్దామా?' అంటూడా స్టూడియో వాడు. ఎన్ని మండి పోతుంది—అసేది నిజమే. మరి అయ్యవారికని జోకునా అనిపించినా అమ్మాయిక అసమ్యాగా లోచడంలో అశ్చర్యంలేదు కదా?.. ఇలాంటివే వాడు. గమ్మత్తయిన పేర్లన్నవాళ్ళు యిలాంటి సిల్లీ పల్కురింపులకి గురి అవుతూ వుంటారు— మీరు వినే వుంటారు— పుల్లయ్య అనేవరికి పిచ్చి పుల్లయ్య అని .. ఇలాగే స్త్రీల పేర్లకలూ— సిల్లీ కమెంట్లకీ, నెట్టి రిలవుతుంటే, గురి అవుతూంటాయి — మహిళా మండలి అంటే సమాజ మండలి అనీ, వంటింటి సాహిత్యమనీ, అంతా అంటూ వుంటారు. అంటూనే చదువుతూ వుంటారు. తమకీ అనుభవులాయోహోనని సంగతాళ్ళు ఒ పేర్లనిగా వినలు కంపిస్తూనే వుంటారు ! దెప్పేస్తే నమిటంటే— తమ మాట యిలుసుంటే మాటలు పిడనందెవిసా పెంటే వారిని అవహేళన చేసే ఇలాంటివి వుండవం— సామాన్య మానవ [illegible] వాళ్ళ వాళ్ళ పేరు [illegible] వస్తుంటుగ్గా "హాల్లో డియర్" అని ఎదురూ సల్కురించే వారు. 'హాల్లో డియర్, మామకి!'అనేసి గట్టిగా నవ్వేసేవారు. రిపార్టి. నరదా విషయాల్లో కాని, ఎదుటి వ్యక్తిని బాధించే విషయంలో— ఇంత సూటిగా మాట్లాడటం అంటే మనకు బాధిపడే వేదనం కలుగుతుంది పోవడమే కదా !

ఆహారంకోసం దొమ్మీలు సహించం: కరుణానిధి ప్రకటన

మద్రాసు, జూలై 29: ఆహార రంగంలో ఎదురవుతున్న ఇబ్బందులను ఆసరాగా తీసుకుని రాష్ట్రంలోని ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టే ఉద్దేశ్యంతో అందోళనలూ ప్రారంభిస్తే ప్రభుత్వం గట్టి చర్యలకుసిద్ధంగలదని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నిన్న 'తీర్మానములు' 'మూడా తీర్మానాలు' అని పేర్కొనదగిన ప్రకటన చేశారు.

ఇక్కడ జరిగిన జిల్లా కలెక్టర్ల, పోలీసు అధికారుల సమావేశం చివర్లో ప్రసంగిస్తూ ప్రజల లక్షమ నిల్వదారులు, దొంగ రవాణా దారుల మొదలైన వారికి సంబంధించిన వివరాలను తెలియజేస్తే, వెంతోపేస్తామని అయన అన్నారు. అయితే ఆహారధాన్యాల దొంగిలుసుడుదం, గురాణాలను గిడ్డంగులను లూటీ చేయడం మొదలైన పనులు చేసే వ్యక్తుల్ని తమ చేతులలోకి తీసుకోరాదని ఆయన అన్నారు. ఇవి చట్టవిరుద్ధమైన పనులని, అటువంటి కార్యకలాపాలన్నీ ప్రభుత్వం చర్య తీసుకుంటుందని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

రాష్ట్రంలో ఆహారోత్పత్తి అధికంచేయడానికి ప్రభుత్వం మరింతకృషి చేయగలదని ముఖ్యమంత్రి అన్నారు. అక్రమ నిల్వదారులు సూదు, పన్నగర్లమాద గట్టి చర్య తీసుకోగలరని, ధరలను అదుపులో వుంచడానికి మరికొన్ని చర్యలను చేపట్ట గలరని చెప్పారు.

చౌకగా బియ్యం సంపాదించడానికి గుంపు విఫలయత్నం

విన్న ఉత్తర మద్రాసులోని రాయపురంలో దాదాపు 25 మంది గల ఒక గుంపు ఒక దుకాణానికి వెళ్లి బియ్యం చౌకగా అమ్మమని అడిగారు.

ఈ లోపల ఒక పోలీసు బృందం అక్కడికి వచ్చి జనాన్ని తరిమివేసింది. దానితో జనం రాళ్ళు రువ్వడం ప్రారంభించారు. రాళ్ళు విసరుడులో ఒక స్త్రీ గాయపడింది. ఈ సందర్భంగా పదుగురిని అరెస్టు చేశారు.

బొంబాయిలో అక్రమ నిల్వల పట్టివేత

నిన్న బొంబాయి పోలీసులు జరిపినదాడులలో అక్రమంగా నిలువ చేయబడిన 7,200 కిలోల గోధుమ, బోలెడు పప్పులు దొరికాయి. నిన్నటి ఈ దాడులలో పోలీసులు ఆరుగురిని నిర్బంధంలోకి తీసుకున్నారు.

ఎరువుల కార్డుల ఫోర్జరీకి అరెస్టు

బందరు, జూలై 28: దివి తాలూకా ఘంటసాల గ్రామంలో వేమూరి గోపాలరావు, బిట్టి సత్యరావు, వేమూరి యానయ్య అనే వారు తమకు జారీ చేసిన ఎరువు కోటా కార్డులలో పేర్కొన్న ఎకరాల సంఖ్యను పది రెట్లుగా చేసినందున, అధికారులబూరిని అరెస్టు చేశారు. వీరితోపాటు శ్రీ కొల్లూరు లక్ష్మయ్యఅనేవారిని కూడా అరెస్టు చేశారు. వీరిపై కార్డులు, మానుదగా సరాలంగ సేసులు పెట్టినట్లు ఆర్. డి. వో. శ్రీ ఆర్. కోదండరామరెడ్డి చెప్పారు. ఈ కేసుకు సంబంధించిన శ్రీ గోపాల్ పెంకటయ్య, యానయ్య అనేవారు పరారీలో ఉన్నట్లు తెలియజేశారు. (స్వ. వి.)

బస్సు ప్రమాదంలో స్త్రీ దుర్మరణం

నెల్లూరు, జూలై 29: శక్తికి పది మైళ్ళ దూరంలోని వేదగిరి నరసింహస్వామి ఆలయంవద్ద నిన్న జరిగిన ఒక బస్సు ప్రమాదంలో ఒక స్త్రీ మరణించింది. మరో అరుగురు గాయపడ్డారు.

కొండమీదినుంచి బస్సు తగడానికి బయలు దేరినప్పుడు బ్రేకులు సరిచెయ్యలేదని అందువల్ల కిందికి దొర్లిపోయిందని తెలుస్తోంది. మరికొందరికి చిన్న చిన్న గాయాలు తగిలాయి.

కొండమీది నరసింహస్వామి ఆలయంలో జరుగుతున్న మహాయజ్ఞాన్ని చూడాలనికి వచ్చే యాత్రికుల సౌకర్యార్థం ప్రత్యేకంగా బస్సులు నడుపబడుతున్నాయి. (స్వ.వి.)

శ్రీ బ్రహ్మానందరెడ్డి జన్మదినోత్సవం

హైదరాబాదు, జూలై 29: కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డికి నిన్న 65 సంవత్సరాలు నిండాయి.

రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ సభ్యులు, తదితరులు అసంఖ్యాకంగా నిన్న ఉదయం ఆయన ఇంటికి వెళ్లి ఆయనను కలుసుకుని జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు.

పశ్చిమగోదావరి జిల్లాలో కలరా వ్యాధి

ఏలూరు, జూలై 29: పశ్చిమ గోదావరి జిల్లా కలరాపీడిత ప్రాంతంగా ప్రకటించబడింది. వ్యాధివ్యాప్తిని నిరోధించడానికి చర్యలు తీసుకోబడినవి.

కేరళ, కర్నాటక, బీహార్ రాష్ట్రాలలో వరద భీభత్సం

కొచ్చిన్, జూలై 29: వారాంతంలో కేరళలోని ఉత్తర, మధ్య జిల్లాలలో కుంభవృష్టివల్ల కలిగిన ఉపద్రవాలలో కనీసం 38 మంది మరణించారు. ఇడుక్కి జిల్లాలో మరో తీవ్రమైన నష్టం జరిగిందనీ, ఆ జిల్లాలోనే 28 మంది ప్రాణాలు కోల్పోయారని తెలియ వచ్చింది. ప్రతిచోటా వరదలు తగ్గుముఖం పట్టినట్లు నిన్ననే వార్తలు అందాయి.

ఇడుక్కి మంచి పేరిన సమాచారం బట్టి జిల్లాలో 150 ఇళ్ళు పూర్తిగా దెబ్బ తిన్నట్లు తెలుస్తున్నది.

ఖరియమంగళం పవర్‌హౌస్‌లోకి వరదనీరు చొచ్చుకువచ్చిన కారణంగా గంటకు 45,000 యూనిట్‌ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పోయింది.

కోట్టయం నగరం మీద పాకల పట్టణం రెండు మూడు అడుగుల నీటిలో తేలియాడు తున్నదట.

కర్నాటకలో

దక్షిణకెనరాలో వరదలవల్ల 10,000 మంది నష్టపడ్డారు. దాదాపు 3000 యిళ్ళు దెబ్బ తిన్నాయి. దక్షిణ కెనరాలో సహాయ కార్యక్రమాలకుగాను రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు బెంగుళూరు వార్త. 75,000 ఎకరాలలో వరిపంట దాదాపు పూర్తిగా నష్టమై పోయినదట.

బీహార్‌లో

అటు బీహార్‌లో మహానంది, దామోదర్, కోసి నదులు పొంగాయి. పట్నా జిల్లా నుంచి వచ్చిన సమాచారం అందింది.

అరుణాచల్ ప్రదేశ్‌లోని లోహిత్, డిగారూ మొదలైన నదులకు ఉత్తర

శాసనసభ రద్దు కోరికను జె. పి. విరమిస్తే పదవికి రాజీనామా: శ్రీ గఫూర్ ప్రకటన

